క్లుప్తంగా

మంత్రిని కలిసిన అధికారులు



డీఈలకు సూచనలిస్తున్న మంత్రి

దమ్మపేట: ఆర్అండ్‌బీ అధికారులు పలువురు రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావును మండలంలోని గండుగులపల్లి నివాసంలో గురువారం కలిశారు. ఇటీవల బదిలీపై వచ్చిన అశ్వారావుపేట డీఈ ప్రకాష్, ములకలపల్లి డీఈ విశ్వనాథం మంత్రిని కలవగా అశ్వారావుపేటలో రహదారి విస్తరణ, కటుకూరు – ములకలపల్లి రహదారి పనులను త్వరగా పూర్తిచేయాలని సూచించారు. నాయకులు పైడి వెంకటేశ్వరరావు, కొయ్యల అచ్యుతరావు, ఎల్లిన రాఘవరావు, యర్రగొర్ల రాధాకృష్ణ, కాసాని నాగప్రసాద్, దొడ్డా ప్రసాద్, తుమ్మల శేషుబాబు, యర్రా వసంతరావు పాల్గొన్నారు.

విద్యార్థినికి కలెక్టర్ అభినందన



సౌమ్యను సత్కరిస్తున్న కలెక్టర్, తదితరులు

ములకలపల్లి: ఇంటర్ ద్వితీయ సంవత్సర ఫలితాల్లో రాష్ట్రస్థాయి ర్యాంక్ సాధించిన మూకమామిడికి చెందిన పెంబుల సౌమ్యను కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అభినందించారు. ములకలపల్లి కస్తూర్బా గాంధీ బాలికల కళాశాల విద్యార్థిని సౌమ్య ఎంపీహెచ్‌డబ్ల్యూ గ్రూప్‌లో రాష్ట్రస్థాయిలో మూడో ర్యాంక్ సాధించడంతో గురువారం ములకలపల్లి వచ్చిన కలెక్టర్ ఎమ్మెల్యే జారె ఆదినారాయణతో కలసి ర్యాంకర్ సౌమ్య, తల్లిదండ్రులు సమ్మక్క, రాంబాబులను సత్కరించారు. తహసీల్దార్ గుడ్ల పుల్లారావు, ఎంపీడీఓ గద్దె రేవతి, ఎంఈఓ సత్యనారాయణ, కస్తూర్బా ఎస్‌ఓ మహేశ్వరి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్ రావు, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు గుంపుల రవితేజ, సుధీర్ ఉన్నారు.

భక్తులకు అన్నదానం

మణుగూరు రూరల్ : మండలంలోని సమితిసింగారం పంచాయతీ సాయినగర్‌లో వేంచేసియున్న శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయంలో బాబా వారికి గురువారం ప్రత్యేక పూజలు, భక్తులకు అన్నదానం నిర్వహించారు. అన్నదాత కేసా రాజేంద్రప్రసాద్–అరుణ దంపతులు ఆలయకమిటీ సభ్యులు సన్మానించారు. ఆలయ కమిటీ సభ్యులు దోసపాటి నాగేశ్వరరావు, సీహెచ్.బాలకేశవరావు, అర్చకులు పవన్ కుమార్ వర్మ, గుమస్తా వెంకన్న, సాయి సేవకులు, భక్తులు పాల్గొన్నారు.

రజతోత్సవ సభకు జనసమీకరణ చేయాలి



మాట్లాడుతున్న రామకృష్ణ

దుమ్ముగూడెం: బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకకు మండలం నుండి భారీగా జనసమీకరణ చేయాలని భద్రాచలం నియోజకవర్గ బాధ్యులు మానె రామకృష్ణ పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం లక్ష్మీనగరంలోని పార్టీ కార్యాలయంలో మండల కన్వీనర్ కణితి రాముడు అధ్యక్షతన కార్యకర్తల సమావేశంలో సభ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాగి శ్రీనివాసరాజు, సొసైటీ డైరెక్టర్ కాలవ పూర్ణయ్య, నాయకులు కామేష్, సీతారామారావు, జోగా బుజ్జి, దామెర్ల శ్రీనివాసరావు, భూపతి, నర్సింహారావు, నోముల రామిరెడ్డి, లంక శివ, కిట్టు, జంగిటి రాము, పాండ్రా రాము పాల్గొన్నారు.

ములకలపల్లి: ఈనెల 27న నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని పార్టీ మండల అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఏర్పాటుచేసిన మండలస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడగా మాజీ జెడ్పీటీసీ సున్నం నాగమణి, మాజీ ఎంపీపీ మట్ల నాగమణి, రాంబాబు, బండి కొమరయ్య, చందర్‌రావు, హనుమంతు, సున్నం బాబూరావు ఉన్నారు.

వినతి

మణుగూరు రూరల్ : సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలోని కొండాపురం భూగర్భగని కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గని మేనేజర్ పి.నర్సింహారావుకు గురువారం వినతిపత్రం అందజేశారు. ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి వై.రాంగోపాల్ మాట్లాడుతూ.. గనిలో కనీస సౌకర్యాలను ఏర్పాటు చేయడంతో పాటు మూడు షిఫ్టులలో డ్రైవర్లను నియమించాలన్నారు. నాయకులు ఎంవీ.రాంనర్సయ్య, ఆవుల నాగరాజు, ఆంతోని రవికుమార్, నాగేశ్వరరావు, ఈశ్వర్‌రావు, అరుణ్, జంపయ్య, గాంధీ పాల్గొన్నారు.

ఆళ్లపల్లికి తొమ్మిదేళ్లు..!

అయినా మండలం.. అభివృద్ధికి ఆమడ దూరం

- కార్యాలయాలకు సొంత భవనాలు కరువు
- మోక్షం కలగని రహదారులు



ఆళ్లపల్లి వ్యూ..

గుండాల: నూతన మండలం ఏర్పాటయితే అభివృద్ధి వేగవంతం అవుతుందని కలలు కన్న మండల వాసులకు నిరాశే మిగిలింది. జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే సింగిల్‌గా ఉన్న గుంతలరోడ్డు.. నియోజకవర్గానికి వెళ్లాలంటే సరైన రోడ్డూ లేదు.. మండలం ఏర్పాటు జరిగి తొమ్మిదేళ్లు కావస్తున్నా ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు కరువు.. ఉన్నత చదువులకు కళాశాల లేదు. అప్‌గ్రేడ్ లేకుండా 12 గంటలు మాత్రమే పనిచేసే ప్రభుత్వాస్పత్రి.. అటవీశాఖ అనుమతులు రాని బ్రిడ్జీలు, రోడ్లు అనేకం.. ఇలా చెప్పుకుంటూ పోతే ఆళ్లపల్లి అభివృద్ధికి ఆమడదూరంలో నిలిచిపోయింది.

అటవీశాఖ అనుమతులు లేక..

మండలకేంద్రం నుంచి పినపాక నియోజకవర్గం వెళ్లేందుకు మర్కోడు–రేగళ్ల మధ్య రోడ్డుకు అనుమతి లేదు. వెంకటాపురం–ఆళ్లపల్లి మధ్య అదే పరిస్థితి. ఇక గుండాల– ఆళ్లపల్లి మధ్య కిన్నెరసాని పై బ్రిడ్జీ, రోడ్డు నిర్మాణానికి నిధులు ఉన్నప్పటికీ అటవీశాఖ అనుమతులు లేక పనులు నత్తనడకన సాగుతున్నాయి. ముఖ్యంగా ఆళ్లపల్లి మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రానికి డబుల్ రోడ్డు సౌకర్యం లేదు. దీంతో సింగిల్ రోడ్డుపై నిత్యం ప్రయాణిస్తుండగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. అడవిరామారం, రాయిగూడెం గ్రామాలకు సరైన రోడ్డు లేదు.



ఐదేళ్లుగా సాగుతున్న గుండాల–ఆళ్లపల్లి మధ్య కిన్నెరసాని బ్రిడ్జి నిర్మాణం

పూర్తిస్థాయిలో వైద్యమూ కరువే..

ఏనాటి నుంచో ప్రభుత్వాస్పత్రి 24 గంటల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేయాల్సి ఉంది. అప్‌గ్రేడ్ అయితే సిబ్బంది, డాక్టర్లు పెరగడంతో పాటు, సౌకర్యాలు అందుబాటులోకి ఏజెన్సీ గ్రామాలకు పూర్తి స్థాయిలో వైద్యం అందుతుందని స్థానికులు వాపోతున్నారు. ఇక్కడి విద్యార్థులపై చదువుల కోసం పట్టణాలకు వెళ్లాల్సి వస్తుందని, జూనియర్ కళాశాల మంజూరి చేయాలని కోరుతున్నారు. ఇంకా ఎస్సీ, బీసీ వసతీ గృహాలు సైతం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు ఆళ్లపల్లి మండలంపై ప్రత్యేక దృష్టి సారించాలని మండల వాసులు కోరుతున్నారు.

కార్యాలయాలన్నీ ఒకేచోట నిర్మించాలి



మండలంలో ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు లేక ఇబ్బందులు పడుతున్నాం. మాతో పాటు అధికారులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ స్థలం ఉంది. నిధులు మంజూరి చేసి ఒకే చోట సముదాయ భవనాలు నిర్మించాలి. బీసీ, ఎస్సీ హాస్టల్, జూనియర్ కళాశాల మంజూరు చేయాలి.

– రేసు ఎల్లయ్య, ఆళ్లపల్లి

అటవీశాఖ అనుమతులు ఇవ్వాలి



గుండాల రోడ్డు, పెద్ద వెంకటాపురం, రేగళ్ల రోడ్లకు అటవీశాఖ అనుమతులు ఇవ్వాలి, నిధులు ఉన్నా ఉపయోగం లేదు. ముఖ్యంగా ఆళ్లపల్లి నుంచి కొత్తగూడెం జిల్లా కేంద్రానికి డబుల్ రోడ్డు మంజూరి చేయాలి. సరైన రోడ్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

– కొండ్రు మంజుభార్గవి, మాజీ ఎంపీపీ

కార్యాలయాలకు సొంత భవనాలు నిల్



ప్రభుత్వ కార్యాలయాలు కొనసాగుతున్న పాఠశాల భవనం

మండలంలో ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాల నిర్మాణం జరగడం లేదు. మండల పరిషత్, ఐకేపీ, ఈజీఎస్ కార్యాలయాలు హైస్కూల్ తరగతి గదుల్లో నడిపిస్తున్నారు. వివిధ పనులపై వచ్చే ప్రజలు ఇరుకు గదుల్లో, మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. సభలు సమావేశాలు నిర్వహించాలంటే ఆరుబయట టెంట్లు వేసుకోవాల్సిందే. తహసీల్దార్ కార్యాలయం పశువుల ఆస్పత్రి భవనంలో నడుస్తోంది. వ్యవసాయ శాఖకు సొంతభవనం లేక రైతువేదికే కార్యాలయం అయింది.



పశువైద్యశాల భవనంలో తహసీల్

ప్రభుత్వ స్థలం ఉన్నప్పటికీ భవనాలకు నిధులు మంజూరు లేక పాలన ఇబ్బందిగా మారింది.

రక్తదానంతో ప్రాణదాతలు కండి

- ఏఎస్పీ విక్రాంత్ సింగ్

భద్రాచలంటౌన్: రక్తదానం ప్రాణదానంతో సమానమని, రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలిచేందుకు యువత ముందుకురావాలని భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ సింగ్ అన్నారు. స్థానిక ఇండియన్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రక్తనిధి కేంద్రాన్ని ఆయన గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ.. ఒకరు రక్తదానం చేస్తే ముగ్గురి ప్రాణాలు నిలుస్తాయన్నారు. అనంతరం సికిల్‌సెల్ ఎనిమియా వ్యాధితో బాధపడుతూ రక్తం ఎక్కించుకున్న వారికి దుస్తులు, పోషకాహారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఆర్‌సీఎస్ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ఎల్.కాంతారావు, తిప్పన సిద్దులు, చంద్రప్రసాద్, సూర్యనారాయణ, రాజారెడ్డి, దేశప్ప, భానుప్రసాద్, భూపతిరావు, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.



పండ్లు పంపిణీ చేస్తున్న ఏఎస్పీ

'డబ్బు ఇస్తేనే ఇందిరమ్మ ఇల్లు'



నిరసన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

చంద్రుగొండ: డబ్బులు ఇస్తేనే ఇందిరమ్మ ఇల్లు మంజూరవుతుందని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేస్తున్నట్లు మండలంలోని గుర్రాయిగూడెం గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు గురువారం గ్రామంలోని ప్రధాన రోడ్డుపై ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలో మొత్తం 79 మందితో అర్హుల జాబితా రూపొందించగా కాగా 18 ఇళ్లు తొలివిడతగా కేటాయించారని, ఇళ్లు మంజూరు కావాలంటే రూ.50 వేలు ఇవ్వాలని గ్రామానికి చెందిన నాయకులు డిమాండ్ చేస్తున్నట్లు వాపోయారు. ఈ నేపథ్యంలో ప్రత్యేకాధికారి గ్రామంలో విచారణ చేపట్టగా రెండు వర్గాల మధ్య తీవ్రస్థాయి వాగ్వాదం చోటుచేసుకోవడంతో ప్రత్యేకాధికారి విచారణ నిలిపివేసి వెనుదిరిగారు. సమాచారం అందుకున్న పోలీసులు చేరుకుని ఘర్షణ చెలరేగకుండా అదుపుచేశారు.

సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి

భద్రాచలంటౌన్: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్‌కోడ్‌లు కార్మిక హక్కులకు ఉరితాళ్ల వంటివని వాటి అమలును అడ్డుకునేందుకే మే 20న నిర్వహించనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను అన్ని రంగాల వారు పాల్గొని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కె.బ్రహ్మాచారి అన్నారు. ఈ మేరకు స్థానిక సీఐటీయు కార్యాలయంలో గురువారం జరిగిన సీఐటీయూ పట్టణ11వ మహాసభకు ఆయన హాజరై మాట్లాడారు. పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను లేబర్ కోడ్‌ల అమలుతో కేంద్ర ప్రభుత్వం బలహీన పరుస్తుందన్నారు. ప్రస్తుతం అమల్లో ఉన్న చట్టాల్లో కార్మికులకు అనుకూలంగా ఉన్న అనేక అంశాలను నూతనంగా తెచ్చిన లేబర్‌కోడ్‌లో కేంద్ర ప్రభుత్వం తొలగించిందన్నారు. వేతన, ఉద్యోగ, సామాజిక భద్రత కోసం సార్వత్రిక సమ్మెను కార్మిక వర్గం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సభలో బండారు శరత్ బాబు, మీడియం సావిత్రి, ఎంబీ నర్సారెడ్డి, గడ్డం స్వామి, సంతోష్, అప్పారి రాము, ప్రతాప్, నారాయణ, రత్నం, గుమ్మడి నాగరాజు, రమాదేవి, రమణ, జాకీ, వేణు, చంటి, శ్రీను, రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బ్రహ్మాచారి

హత్యాయత్నానికి పాల్పడిన వారిని శిక్షించాలి



మాట్లాడుతున్న ప్రభాకర్‌రెడ్డి

బూర్గంపాడు: బీజేపీ మండల అధ్యక్షుడు బీరక సాయి శ్రీనివాస్‌పై హత్యాయత్నానికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం సారపాకలోని పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గోవుల అక్రమ రవాణాను అడ్డుకోబోయిన శ్రీనివాస్‌పై జింకలగూడెం గ్రామానికి చెందిన వ్యక్తులు కర్రలతో దాడిచేసి హతమార్చేందుకు యత్నించారని, ఈ ఘటనలో సాయి శ్రీనివాస్ తీవ్రంగా గాయపడ్డాడని, ఘటనకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. బాధిత సాయి శ్రీనివాస్ కుటుంబానికి పార్టీ అన్నివిధాల అండగా ఉంటుందన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు ఏనుగుల వెంకటరెడ్డి, ప్రసాద్, గుగులోత్ బాలునాయక్, బిజ్జం శ్రీనివాసరెడ్డి,చుక్కపల్లి బాలాజీ, కేసగాని శ్రీనివాస్, దుప్పటి సురేష్ పాల్గొన్నారు.

జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం

మణుగూరు రూరల్: జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని మణుగూరు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ టి.శ్రీనివాసరావు కేక్ చేసి సిబ్బందికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ పల్నాటి వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది, ఈ పంచాయితీ కంప్యూటర్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

అందాల పోటీలు నిర్వహించొద్దు

దమ్మపేట: మహిళల వ్యక్తిత్వం, గౌరవంను కించపరిచే అందాల పోటీలను నిర్వహించడం సరికాదని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ పార్టీ అనుబంధ ప్రగతిశీల మహిళ సంఘం పాల్వంచ డివిజన్ కార్యదర్శి తోడెం దుర్గమ్మ అన్నారు. గురువారం దమ్మపేట శివారులోని మల్లారం కాలనీలో నిర్వహించిన ప్రగతిశీల మహిళ సంఘం మండల సమావేశంలో ఆమె మాట్లాడుతూ... కార్పొరేట్ కంపెనీల వ్యాపార ప్రకటనల్లో మహిళలను విలాస వస్తువుగా చూపించి, వ్యాపారం చేయడం హేయమైన చర్య అన్నారు. అనంతరం ప్రగతిశీల మహిళ సంఘం మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షురాలిగా తెల్లం బంగారమ్మ, ఉపాధ్యక్షురాలిగా చెన్నమ్మ, ప్రధాన కార్యదర్శిగా కోండ్రు లక్ష్మి తదితరులను ఎన్నుకున్నారు. సరస్వతి, ముక్తేశ్వరి, సున్నం దుర్గమ్మ, నాగమణి పాల్గొన్నారు.

ఆరబోసిన ధాన్యాన్ని కొనాలి



ధాన్యాన్ని పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

మణుగూరు టౌన్: రైతులు కల్లాల్లో ఆరబెట్టిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేసి భరోసా కల్పించాలని సీపీఎం మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు అన్నారు. గురువారం మండలంలో స్థానిక రైతులు కల్లాల్లో ఆరబోసిన ధాన్యాన్ని పరిశీలించారు. రాములు, నైనారపు నాగేశ్వరరావు, రైతులు శ్రీనివాస్ రెడ్డి, వెంకట్రావ్, పాయల్ సత్యనారాయణ ఉన్నారు.

రైతులతో సమావేశం

మణుగూరు రూరల్ : మండల పరిధిలోని తిర్లాపురంలో సింగరేణి విస్తరణ భూసేకరణలో భాగంగా రైతులతో మణుగూరు తహసీల్దార్ రాఘవరెడ్డి గురువారం సమావేశం నిర్వహించారు. ఓసీ విస్తరణకు భూములు ఇస్తే తగిన పరిహారం సింగరేణి చెల్లిస్తుందన్నారు. రైతులు మాట్లాడుతూ... మెరుగైన ప్యాకేజీ, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పిస్తేనే భూములను ఓసీ విస్తరణ కోసం ఇస్తామని స్పష్టం చేశారు.

సమస్యల పరిష్కారంపై సంతకాల సేకరణ



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

మణుగూరు రూరల్: ఆల్‌ఇండియా లాయర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మణుగూరు బార్ అసోసియేషన్ న్యాయవాదుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంతకాల సేకరణకు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు దాసరి కవిత, కందిమళ్ల నర్సింహరావు, పోశం భాస్కర్, పానుగోటి కిషన్, మేదరమెట్ల శ్రీనివాసరావు, అంకం సర్వేశ్వరరావు, జాడి చొక్కయ్య, చిర్రా సరస్వతి, పద్మావతి, సంధ్య, శైలజ, వాసవి, అశోక్‌కుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు చేయూత

దుమ్ముగూడెం: మండలంలోని పర్ణశాల పంచాయతీ పరిధిలోని పిరాయిగూడెం అగ్నిప్రమాద బాధిత కుటుంబాలకు భద్రాచలంకు చెందిన ఆదివాసీ మహిళా చైతన్య శక్తి ఆధ్వర్యంలో గురువారం చేయూత నందించారు. ఈ మేరకు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అనసూయ, అరుణలు సేకరించిన రూ.12 వేలు, బియ్యం, వంటపాత్రలు , గిన్నెలు చీరలు అందజేశారు. ఎస్.ఆశాలత, పూసం సౌందర్య వేణి, అపక సుశీల, సాయమ్మ, వాగే రాజేశ్వరి, దేవరాజ్, కోరం మురళి ఉన్నారు.

దివ్యాంగుడికి..



ఆర్థికసాయం అందజేస్తున్న ఎంపీడీఓ

దుమ్ముగూడెం: మండలంలోని పెద్ద బండిరేవు గ్రామానికి చెందిన దివ్యాంగుడు సోయం రాముకు బుర్గంపాడు మండలం మోరంపల్లి బంజరు గ్రామానికి చెందిన చేయూత ట్రస్ట్ చేయూత అందించింది. ఈ మేరకు ఎంపీడీఓ బద్ది రామకృష్ణ చేతుల మీదుగా రూ.8 వేల ఆర్థికసాయాన్ని రాము అక్క సమ్మక్కకు అందజేశారు. ట్రస్ట్ చైర్మన్ కైపు లక్ష్మీనారాయణ రెడ్డి, గౌరవాధ్యక్షుడు కె.వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ కైపు నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి జెక్కిరెడ్డి మల్లారెడ్డి, సహాయ కార్యదర్శి గాది నర్సిరెడ్డి, ట్రస్ట్ సభ్యులు సాయిబాబా పాల్గొన్నారు.

విద్యార్థులకు సన్మానం




సన్మానిస్తున్న గ్రామస్తులు

అశ్వారావుపేటరూరల్: ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గ్రామస్తులు గురువారం సన్మానించారు. మండల పరిధిలోని తిరుమలకుంట గ్రామానికి చెందిన జుజ్జురి సాయిపద్మ ఎంపీసీలో 987 మార్కులు, బొల్లుకొండ లీలా వరప్రసాద్ సీఈసీలో 477 మార్కులు సాధించిచడంతో విద్యార్థులను సన్మానించి, కేక్ కట్ చేయించి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బొల్లుకొండ చెన్నారావు, సీతారాములు, రామలక్ష్మయ్య, బొడ్డు సత్తిబాబు, కోసూరి నాగు, పల్లెల తరుణ్, కొమరయ్య, పానుగంటి చెన్నకేశవులు, కొనకళ్ల శ్రీను, వెంకన్నబాబు, వెంకటమహాలక్ష్మీ, కొత్తపల్లి వాణి, సత్యవతి ఉన్నారు.

ఆదేశాలు బేఖాతర్..

- కదలని లారీలు, టిప్పర్లు
- వాహనదారులకు తప్పనితిప్పలు

మణుగూరు టౌన్: లారీయూనియన్ కార్యాలయం బీటీపీఎస్ టిప్పర్ల కార్యాలయం ఒకేచోట ప్రధాన రహదారి పక్కనే ఉండటంతో నిత్యం పదుల సంఖ్యలో వాహనాలు రోడ్లపైనే నిలుపుతుండంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవతుండగా సమస్యలపై 'సాక్షి'లో పలుమార్లు కథనాలు ప్రచురించగా స్పందించిన డీఎస్పీ రవీందర్ లారీ, టిప్పర్ అసోసియేషన్ యూనియన్ల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి యూనియన్ కార్యాలయాలకు దూరంగా వాహనాలు ఉంచాలని ఆదేశాలిచ్చారు. పట్టుమని పదిరోజులు నిబంధనలు పాటించిన లారీ యజమానులు మళ్లీ ఎప్పటిలాగే వ్యవహరిస్తుండటంపై స్థానికులు, వాహనదారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మణుగూరు ఓసీ వైపు నుంచి బీటీపీఎస్, ఓసీ–2కి వెళ్లే లారీలు, ప్రధాన రోడ్డుపై వచ్చే వాహనాలతో ఆ రోడ్డు దాటాలంటేనే ప్రజలు భయపడుతున్నారు. మరోసారి సమస్యపై పోలీసులు దృష్టి సారించి ఇబ్బందులు తొలగించాలని కోరుతున్నారు.



రోడ్లపై నిలిపిన లారీలు, టిప్పర్లు

పహల్గాం దాడిని ఖండిస్తూ నిరసనలు

భద్రాచలంటౌన్: కశ్మీర్ పహల్గాంలో జరిగిన ఉగ్రవాదుల దాడిని ప్రతీఒక్కరు ఖండించాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో అంబేడ్కర్ సెంటర్ నుంచి బస్టాండ్ వరకు గురువారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేశారు. పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, ఎంబీ.నర్సారెడ్డి, శరత్, సంతోష్ కుమార్, నాదెళ్ల లీలావతి, కోరాడ శ్రీనివాస్, ఫిరోజ్, రాఘవయ్య, మాధవరావు, నారాయణ, నాగలక్ష్మి ఉన్నారు.

టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో..

ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ పట్టణంలోని నీటిపారుదల శాఖ సర్కిల్ ఆఫీస్ కార్యాలయంలో టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో మౌనం పాటించి, నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అధ్యక్ష కార్యదర్శులు డెక్క నరసింహారావు, గగ్గూరి బాలకృష్ణ, శ్యామల శ్రీనివాస్, సాధిక్ భాష, పడిగ నరసింహారావు, బాలకృష్ణ, హరన్, గాంధీ, లింగమూర్తి, వెంకటరమణ, మల్లికార్జున్, ప్రసాద్, శాంతకుమారి, గంగరాజు అన్వర్, పాపారావు, సత్యనారాయణ ఉన్నారు.

అశ్వారావుపేటరూరల్: ఉగ్రదాడికి నిరసనగా అశ్వారావుపేటలో శాంతిర్యాలీ నిర్వహించారు. స్థానిక అవేర్ ఆర్‌వీటీసీ, పూజ శ్రీ మాధవన్‌జీ అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాలల ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు ఏవో రాఘవరావు, ఐటీఐ ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు, డాక్టర్ అనూష, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విధుల బహిష్కరణ

దమ్మపేట: ఉగ్రవాదుల దాడిని నిరసిస్తూ, దమ్మపేట బార్ అసోసియేషన్ సభ్యులు గురువారం విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ.. ఈ హత్యోదంతంపై తగు విచారణ జరిపి, దాడికి పాల్పడిన వారిపై చట్ట ప్రకారం కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

మణుగూరు రూరల్: ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. బీఆర్ఎస్ మండల, పట్టణ కన్వీనర్లు కుర్రి నాగేశ్వరరావు, కుంటా లక్ష్మణ్, నాయకులు శ్రీనివాస్, యాదగిరిగౌడ్, ముద్దంగుల కృష్ణ, రమేష్, నర్సింహారావు, రమణ, రాంబాబు, సురేష్, రామకోటి, హర్షనాయుడు, సృజన్, ఉన్నారు.

చంద్రుగొండ: కశ్మీర్‌లో ఇటీవల జరిగిన ఉగ్రదాడికి నిరసనగా మండలకేంద్రంలో ముస్లిం సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో శాంతిర్యాలీ నిర్వహించారు. ఎండి.ఖాజాహుసేన్, యాకూబ్‌అలీ, అహ్మద్, ఇమ్రాన్, వసీం, షబ్బీర్, సాబీర్, పాష ఉన్నారు.



భద్రాచలంటౌన్: ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దహనం చేస్తున్న సీపీఎం నాయకులు



దమ్మపేట: కోర్టు బయట న్యాయవాదులు



అశ్వారావుపేటరూరల్: ర్యాలీ..



మణుగూరు రూరల్: కొవ్వొత్తులతో ప్రదర్శన నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



చంద్రుగొండ: ముస్లిం సంఘాల ఆధ్వర్యంలో..